క్లుప్తంగా

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నిర్వాహకులు

పటాన్‌చెరు: మానసిక ప్రశాంతత కోసం ప్రతీ ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శాంతయ్య, డీఎల్ సీఐ వినాయక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గృహ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలి

పటాన్‌చెరు టౌన్: గృహ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని గృహ కార్మికుల యూనియన్ డైరెక్టర్ సిస్టర్ జెస్సీ మేరీ, ఫీల్డ్ కోఆర్డినేటర్లు పద్మావతి, సుజాత అన్నారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలో గృహ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో గృహ కార్మికుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ కార్మికులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వారికి సంక్షేమ బోర్డు, సమగ్రమైన చట్టం, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, వారానికి ఒక రోజు సెలవు, గృహ కార్మికులను కూడా కార్మికులుగా గుర్తించి అని సదుపాయాలను కల్పించాలన్నారు. పటాన్ చెరు, రామచంద్రాపురం పట్టణాల పరిధిలో ఇప్పటివరకు గృహ కార్మికులు మొత్తం 560 మంది సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. జూన్ 16వ తేదీన అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరులోని గృహ కార్మికుల తో కలిసి సమావేశం నిర్వహించామన్నారు. గృహ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమావేశంలో చర్చిస్తామన్నారు.

నిధులు మంజూరు చేయండి



వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతీనగర్ డివిజన పరిధిలోని కాలనీలలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గురువారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం డివిజన్ పరిధిలో వార్డు కార్యాలయాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అధికారులు మరింత అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు. నిధులు మంజూరుపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సమష్టి కృషితో సత్ఫలితాలు



సిబ్బందిని సన్మానిస్తున్న డీఎం

నారాయణఖేడ్: సమష్టి కృషితోనే సత్ఫలితాలను సాధించవచ్చని నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. మే నెలలో డిపోకు రూ.35లక్షల ఆదాయం వచ్చింది. డ్రైవర్లు బీరయ్య 117లీటర్ల డీజిల్‌ను ఆదా చేయడంతో రూ.12వేలు, కిషన్ 81లీటర్లు ఆదా చేయడంతో రూ.8వేల మేరకు డిపోకు ప్రయోజనం చేకూరింది. కండక్టర్లు మల్లయ్య స్వామి, సూర్యకాంత్ అధిక ఆదాయాన్ని తెచ్చారు. గురువారం డిపోలో అభినందన సభను ఏర్పాటు చేసి డీఎం వారిని సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పల్లె ప్రగతి వేడుకలు



రాయికోడ్(అందోల్): పంచాయతీ కార్మికులకు సన్మానిస్తున్న దృశ్యం

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌తో పాటు వివిధ గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయతీల్లో గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు. వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి దేశానికే ఆదర్శం

జిల్లా వ్యాప్తంగా గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాలను అలంకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోహీర్ మండలం కొత్తూర్(కె) సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



జోగిపేటలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



హత్నూర (సంగారెడ్డి): మాదారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి



కోహీర్ మండలం కొత్తూర్(కె)లో గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన



నారాయణఖేడ్: మహిళలు వేసిన ముగ్గులు



వట్‌పల్లి (అందోల్): కార్మికులను సన్మానిస్తున్న సురేఖ



న్యాల్‌కల్: టేకూర్‌లో జాతీయ జెండాలను ఎగుర వేస్తున్న సర్పంచ్



సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): శంకుస్థాపన చేస్తున్న చింతా ప్రభాకర్



జిన్నారం: గడ్డపోతారంలో..



నారాయణఖేడ్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సంగారెడ్డి టౌన్: పసల్వాదిలో..



ఝరాసంగం(జహీరాబాద్): కక్కర్‌వాడలో ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్, తదితరులు



మునిపల్లి(అందోల్): జెండా ఎగురవేస్తున్న దృశ్యం



కంది (సంగారెడ్డి): బ్యాతోల్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్ తదితరులు

సమస్యల పరిష్కారంపై చర్చ

- ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



సభలో మాట్లాడుతున్న అధికారులు, చిత్రంలో ఎంపీపీ, జెడ్పీవైస్ చైర్మన్ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీపీ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన గురువారం జిన్నారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు జేసీబీలతో నరుకుతుండటంతో అవి ఎండిపోతున్నాయని సభ్యులు ఆంజనేయులు, వెంకటేశం గౌడ్ సభ దృష్టికి తెచ్చారు. జిన్నారం ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది డిప్యూటేషన్‌పై ఇతర ఆస్పత్రులకు వెళ్లారని, దీంతో రోగులకు వైద్యసేవలు అందడంలేదని సభ్యులు తెలిపారు. ఈ విషయం ఉన్నతాధికారులు తెలియజేస్తామని అధికారులు సమాధాన మిచ్చారు. గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల వాయు కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ ప్రకాశ్‌చారి, ఎంపీటీసీ జానాబాయి అధికారులకు తెలిపారు. ఈ విషయంపై పీసీబీ ఈఈ కుమార్ పాఠక్ మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని వదులుతున్న పరిశ్రమలను గుర్తిస్తున్నామన్నారు. మేలో కాలుష్యాన్ని వదులుతున్న 17 పరిశ్రమలకు నోటీసులు జారీ చేశామన్నారు. అనంతరం జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ సభ దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ దశ రథ్‌సింగ్ రాథోడ్, ఎంపీడీఓ రాములు, ఆయాశాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

జహీరాబాద్ టౌన్: వైద్య కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థిని మనస్విని రాష్ట్రీయ బసవదళ్ నాయకులు గురువారం సన్మానించారు. పట్టణంలోని దత్తగిరి కాలనీలో నివాసం ఉంటున్న హద్నూర్ మాతంశెట్టి చంద్రశేఖర్ కుమార్తె మాతంశెట్టి మనస్విని 720కి 645 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా పట్టణంలోని దత్తగిరి కాలనీలోగల బసవ మండపంలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ పాటిల్, జహీరాబాద్ నాయకులు యశ్వంత్ పాటిల్, శరణయ్య, అక్కనబళగ నాయకులు, మనస్విని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మనస్విని సన్మానిస్తున్న నాయకులు

ధాన్యం డబ్బులు చెల్లించాలి

నారాయణఖేడ్: రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను వెంటనే రైతులకు చెల్లించాలని సీపీఎం నారాయణఖేడ్ ప్రాంత కన్వీనర్ సాతిని చిరంజీవి డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. కొనుగోలు చేసిన నెలరోజులు కావస్తున్నా జమ చేయడంలేదని అన్నారు. అసలే అకాలవర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోగా మిలిగిన ధాన్యం అమ్ముకున్నా డబ్బులు రాకపోవడం, మరోవైపు వానాకాలం సీజన్ ప్రారంభమై వారం గడుస్తుండగా రైతబంధు నిధులు సైతం విడుదల చేయకపోవడంతో పెట్టుబడుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలకు పంపం

కొత్తూర్(డి) గ్రామస్తుల తీర్మానం

కోహీర్(జహీరాబాద్): తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపబోమని గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాత్రమే చదివిస్తామని మండలంలోని కొత్తూర్(డి) గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈమేరకు గ్రామ పెద్దలు గురువారం మండల విద్యాధికారి శంకర్ అధ్యక్షతన పాఠశాల ప్రాంగణంలో సమావేశమయ్యారు. తమ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తే తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి ఆనుకొని ఉన్న గుట్టపై నిరుపయోగంగా ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనాన్ని గ్రామ పంచాయతీ నిధులతో మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



కొత్తూర్(డి) పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం

కొత్త పంచాయతీలకు నూతన భవనాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: అందోల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలన్నింటికీ నూతన భవనాలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చౌటకూర్ మండలంలోని బద్రి గూడెం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పట్లోళ్ల జయ్‌పాల్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీపీ చైతన్య విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ మధులత, సర్పంచ్‌ల ఫోరమ్ కిష్టారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాణిక్ రెడ్డి, తహసీల్దార్ కిష్టయ్య, సర్పంచ్ భైరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలున్నాయని రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పనగేష్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేసీఆర్ విద్యా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, అందుకు నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జెమిని కుమారి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పాలన

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మున్సిపల్ పాలకవర్గం, అధికారుల సమష్టి కృషితోనే పరిపాలన, అభివృద్ధిలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ జిల్లాస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు దక్కించుకుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయం ఆవరణలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీతో కలిసి అభినందన సభ నిర్వహించారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, వైస్ చైర్మన్ అహీర్ పరశురాం, కమిషనర్ గోపు మల్లారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే సన్మానించారు. నియోజకవర్గంలోని వివిధ గామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, సిర్గాపూర్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సంజీవరావు, మహిళా నాయకులు చిమ్నిబాయి పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

నారాయణఖేడ్: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయ 8వ వార్షికోత్సవాలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు 5 గంటలకు ఏకాంత సేవ, కాకడహారతి, సాముూహిక క్షీరాభిషేకాలు, హోమం, సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్రనామ పారాయణం, సత్య నారాయణ స్వామి వ్రతాలు, పల్లకి సేవ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్ మాట్లాడుతూ.. ఎక్కడ భగవత్ నామస్మరణ కొనసాగుతుందో ఆ ప్రాంతం పాడిపంటలతో కళకళలాడుతుందని అన్నారు. ఈ వార్షికోత్సవాల్లో డీఎస్పీ వెంకట్‌రాంరెడ్డి, సీఐ రామకృష్ణ, ఎస్ఐ ఏడుకొండలు, డీఎం మల్లేశయ్య, డిప్యూటీ ఈఈ దుర్గాప్రసాద్, సుధాకర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, కౌన్సిలర్ వివేకానంద్ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిక

సంగారెడ్డి మున్సిపాలిటీ: మండల కేంద్రం చౌటకుర్ గ్రామం గౌరైల కాపర్ల సంఘం అధ్యక్షుడు కోల్కూరి రవి, ఉపాధ్యక్షుడు మాణిక్యం, కార్యదర్శులు కొలకూరి నగేష్, పోచయ్య, ఆశగల పెంటయ్య, ఇంటూరి వీరయ్య, మంతూరి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో గురువారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభులింగం గౌడ్, సీనియర్ నాయకులు కొల్కురి కిషన్, దర్శన్ రెడ్డి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాణిక్ రెడ్డి, తలారి దేవయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ రుణమాఫీ చేయాలి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): రాష్ట్రంలోని ప్రతి రైతుకూ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ గురువారం తెలిపారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయి కష్ట కాలంలో ఉన్న రైతులను రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు వేధిస్తున్నారని, దీంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

◆ 17న విద్యుత్ గ్రీవెన్స్‌డే

సదాశివపేట(సంగారెడ్డి): విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సదాశివపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఈనెల 17వ తేదీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీజీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని ఏడీఈ వీరారెడ్డి తెలిపారు. సదాశివపేట సబ్‌డివిజన్ పరిధిలోని సదాశివపేట, మునిపల్లి, కొండాపూర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కారానికి హాజరయ్యే వారు ఆధార్‌కార్డు, కరెంటు బిల్లు రశీదు, తీసుకురావాలని సూచించారు.

◆ నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జహీరాబాద్ టౌన్: ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆశప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఎకరాకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందచేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వ్యవసాయ అధికారులు ఇంత వరకు నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం చేయలేదని ఆరోపించారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

◆ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ గురువారం ప్రారంభమైంది. ఇటీవల కళాశాలకు వచ్చిన ఉచిత పాఠ్య పుస్తకాలను ప్రిన్సిపాల్ అశోక్, అధ్యాపకులు అర్జున్, యాదగిరి, శ్రీనివాస్, జగదీశ్వర్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

◆ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

న్యాల్‌కల్(జహీరాబాద్): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ అధ్యక్షురాలు అంజమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ఎంపీఓ సురేష్, పీఆర్ ఏఈ కృష్ణ, గ్రామ ప్రత్యేక అధికారి షరీఫ్, గ్రామ సర్పంచ్ స్వరూప నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ పదవులు ముఖ్యం కాదు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవే ముఖ్యంమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి రామచంద్రాపురంలో ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు.

◆ భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం కార్పొరేటర్ పుష్పనగేష్ అధికారులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ జమయమై ఇళ్లలోకి నీరు చేరుతుందన్నారు. అనంతరం రామచంద్రాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని సందర్శించారు. శుక్రవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

◆ రాయికోడ్ ఎస్ఐగా వెంకట్‌రెడ్డి

రాయికోడ్(అందోల్): రాయికోడ్ ఎస్ఐగా వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాయికోడ్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఏడుకొండలు నారాయణఖేడ్‌కు, నారాయణఖేడ్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన వెంకట్‌రెడ్డిని రాయికోడ్ ఎస్ఐగా బదిలీ చేస్తున్న ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వెంకట్‌రెడ్డి రాయికోడ్ ఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు.

◆ ఎన్నికల్లో లబ్ధికోసం ఆర్థిక సహాయం

జహీరాబాద్ టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిపొందడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీ లకు రూ.లక్ష ఆర్థిక సహాయం ప్రకటించిందని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధీర్ బండారి ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సీఎంకు కుల సంఘాలు గుర్తుకు వస్తున్నాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

◆ ముగిసిన కంటి వెలుగు శిబిరం

జహీరాబాద్ టౌన్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరం గురువారం ముగిసింది. పట్టణంలోని పలు వార్డులో శిబిరాలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యనగర్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రజలకు నేత్ర పరీక్షలు చేశారు. పలువురికి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు స్పందన, మంజుల, సూపర్‌వైజర్లు గాయత్రి, హేమలత, ఏఎన్‌ఎంలు కవిత, పుష్పాంజలి, ఆశా వర్కర్లు నందమ్మ, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్‌లో చేరిక

నారాయణఖేడ్: నాగల్ గిద్ద మండలం రత్నానాయక్ తండాకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ ఆధ్వర్యంలో గురువారం ఆయన స్వగృహంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరినవారిలో నాయకులు మోతీరాం, రాథోడ్ బాను, సుభాష్, గోపాల్, హరిదాస్, రాములు, హరిసింగ్, రాంరావు, నారాయణ, మారుతి ఉన్నారు. సురేశ్ షెట్కార్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ నేడు పుల్‌కల్ ఎంపీపీ సమావేశం

పుల్‌కల్(అందోల్): మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరుగుతుందని ఎంపీడీఓ మధులత గురువారం తెలిపారు. ఎంపీపీ చైతన్య విజయ్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలన్నారు.

◆ నేడు మనూరు మండల సర్వసభ్య సమావేశం

మనూరు(నారాయణఖేడ్): ఈనెల 16వ తేదీన మనూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ షాజిలొద్దీన్ గురువారం తెలిపారు. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సమావేశం ఎంపీపీ కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశానికి అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు.